ఊరూరా కల్యాణం

- మార్మోగిన శ్రీరామ నామం
- పెళ్లి వేడుకలహాజరైన వేలాది భక్తజనం

శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా జిల్లాలోని పలు ఆలయాల్లో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిప్రపత్తులతో కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. మంగళవాయిద్యాలతో సీతారాముల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించి ఎదుర్కోల్లు అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వేదిక వద్దకు తీసుకువచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను ఆయ ఆలయ కమిటీలు సమర్పించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాల్లో ప్రత్యేక మంటపాలు ఏర్పాటు చేసి కల్యాణ వేడుకను నిర్వహించారు. కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యే రమేశ్ బాబు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, ప్రజాప్రతినిధులు, హనుమాన్, శ్రీరామ్ దీక్షపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ఇల్లంతకుంట: పొత్తూరులో కల్యాణానికి హాజరైన భక్తులు


చందుర్తి: కట్టలింగంపేటలో శ్రీసీతారాముల కల్యాణంలో భక్తులు


ముస్తాబాద్: కొండాపూర్‌లో..


తంగళ్లపల్లి: జిల్లెల్ల గ్రామంలో సీతారాముల కల్యాణం


బోయినపల్లిలో సీతారాముల కల్యాణం


కోనరావుపేట: ముత్యాలు తలంబ్రాలు తీసుకవస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్


సిరిసిల్లటౌన్: వేడుకల్లో మున్సిపల్‌చైర్‌పర్సన్ కళ దంపతులు


ఎల్లారెడ్డిపేట: తాళిబొట్టు చూపుతున్న పండితుడు

క్లుప్తంగా

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న కొండా రవి

వేములవాడఅర్బన్: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి నడవడికను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని జాతీయ యువజన పురస్కార గ్రహీత కొండా రవి అన్నారు. అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వలంటీర్లు మారుపాక గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం వలంటీర్లు గ్రామంలోని రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో తమ సేవలు అందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుకొవెల శ్రీనివాస్, అంజనేయులు, నవీన్, నారాయణ, దీపిక, వలంటీర్లు పాల్గొన్నారు.

పురాతన ఆలయాలను పరిరక్షిద్దాం


ఆలయ పరిసరాలు పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్: శిథిలావస్థలో ఉన్న ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. ముస్తాబాద్ పెద్దచెరువు గట్టున శిథిలావస్థలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయాన్ని గురువారం పరిశీలించి మాట్లాడారు. చరిత్ర గలిగిన ముస్తాబాద్‌లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పూర్తిగా శిథిలం కావడం కలచివేస్తోందన్నారు. హిందువులు, భక్తులు ఆలయ జీర్ణోద్ధరణకు నడుం బిగించాలన్నారు. సర్పంచ్ గాండ్ల సుమతి, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లకు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

గంభీరావుపేట: మండలంలోని దేశాయిపేట గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద 30 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరయ్యాయి. గురువారం ఇళ్ల నిర్మాణ పనులకు ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి భూమిపూజ చేశారు. దాదాపు రూ.కోటితో ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సర్పంచ్ కూడెల్లి చంద్రకళ, ఎంపీటీసీ బాలమణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ భూపతి సురేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ దయాకర్‌రావు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా అలంకారప్రాయంగా..

- రూ.లక్షలు వెచ్చించినా కనిపించని ఫలితం
- అధికారుల నిర్లక్ష్యం


బండపల్లిలో మిషన్ భగీరథ ట్యాంకు

చందుర్తి: మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ సురక్షితమైన నీరందిస్తామన్న ప్రభుత్వ లక్ష్యం అధికారుల నిర్లక్షంతో నీరుగారిపోతోంది. ఈ పథకంలో భాగంగా చందుర్తి మండలం బండపల్లి ఎస్సీ కాలనీలో లక్షలు వెచ్చించి నిర్మించిన మంచినీటి ట్యాంకు ఐదేళ్లుగా అలంకారప్రాయంగానే మిగిలింది. ఏళ్లు గడిచిన ప్రారంభానికి నోచుకోక పగుళ్లు బారింది. రూ.12 లక్షల వ్యయంతో ఈ ట్యాంకును నిర్మించినా, ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకురాలేక పోయారని ఎస్సీ కాలనీవాసులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

అన్నీ లోపాలే..

ఓవర్ హెడ్ ట్యాంకు వరకు పైపులైన్ వేసి వదిలేశారు. నీటిని పైకి ఎక్కించేందుకు ఏర్పాటు చేయాల్సిన గేట్ వాల్‌ను బిగించలేకనే నిరుపయోగంగా ఉందని కొందరు, ట్యాంకు నిర్మాణంలో లోపాలు ఉండడం వల్లనే వినియోగంలోకి తేవడం లేదని ఆరోపిస్తున్నారు. అయితే ట్యాంకు నింపేందుకు ఇచ్చిన పైపులైన్‌కు కూడా లీకేజీ ఉన్నట్లు కూడా చెబుతున్నారు. లోపాలన్నీ సవరించి త్వరగా కాలనీ వాసులకు నీరందించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీళ్లు ఎప్పడిస్తారో.?



భగీరథ నీరు వస్తుందని చెబితే ట్యాంకు నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు ఒప్పుకున్నాం. ఎప్పుడగినా త్వరలో నీరందిస్తామని చెప్పుతూ వస్తున్నారు. ట్యాంకు నిర్మించి ఐదేళ్లయ్యింది.

– కుమ్మరి లక్ష్మణ్, బండపల్లి

ట్యాంకు నిర్మాణంలో లోపం



ట్యాంకు నిర్మాణంలో లోపాలు ఉన్నాయి. నీటితో నింపితే కారిపోతున్నాయి. ఈ విషయం ఎక్కడ బయట పడుతుందోనని ప్రారంభించడం లేదు. లోపాలు సవరించి నీరందించాలి.

– లింగంపల్లి బాబు, మాజీ వార్డు సభ్యుడు

పైపులు పగిలాయి



వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చాం. కాని పల్లె ప్రగతిలో భాగంగా ట్యాంకు చుట్టూ ఉన్న గడ్డిని ట్రాక్టర్‌తో తొలగిస్తుండగా పైపులైన్ పగిలింది. మరమ్మతు చేయించి రెండు, మూడు రోజుల్లో నీరందిస్తాం.

– రవిశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

చిత్రకథ



నిర్మించారు.. వదిలేశారు

చందుర్తి : ఈ ఫొటోలో చూసేందుకు అందంగా ముస్తాబైనా కనిపిస్తున్న సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయి నాలుగు నెలలైంది. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు విచ్చేసే ప్రజలతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలకు మధ్యన రూ.8 లక్షలతో నిర్మించారు. నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు ఏడేళ్లు పట్టింది. ప్రారంభానికి మరి ఎన్నాళ్లు పడుతుందోనని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

రథోత్సవం

సిరిసిల్లకల్చరల్: శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా సిరిసిల్ల నెహ్రూనగర్ సీతారామాంజనేయ స్వామి రథోత్సవాన్ని గురువారం సాయంత్రం పురవీధుల్లో నిర్వహించారు. వందలాదిగా భక్తులు జైశ్రీరాం నినాదాలతో హోరెత్తించారు.



సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలోని ఏకవల్య గురుకుల పాఠశాలలో 2023–24 సంవత్సరానికి గాను 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి గాను విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం మరిమడ్లలోని పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

రుణమాఫీ రూ.లక్ష చేయాలి

ఇల్లంతకుంట: సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ రూ.లక్ష వరకు చేయాలని వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు గజ్జెల దేవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.90 వేల వరకు మాత్రమే రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటన చేయడం భావ్యం కాదని, హామీ నెరవేర్చకుంటే రాబోయే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని తుర్కపల్లిలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ కాశోల్ల పద్మ గురువారం అందజేశారు. ఉపసర్పంచ్ కృష్ణవేణి, బాలకృష్ణ, దుర్గప్రసాద్, చందు, రంజిత్, దుర్గయ్య, ప్రభుదాస్, బాలయ్య పాల్గొన్నారు.

కిందపడి కూలీకి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలం రాచర్లగొల్లపల్లి బస్టాండ్ ప్రాంతంలో భవన నిర్మాణ పనులు చేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొండయ్య అనే కూలీ ప్రమాదవశాత్తు కిందపడి గురువారం తీవ్ర గాయాలపాలయ్యాడు. అక్కడే ఉన్న అదే గ్రామానికి చెందిన దాసరి గణేశ్, అండె శ్యామ్యూల్‌లు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేసి సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. సకాలంలో ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడినట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రంలోనే అభివృద్ధి


మోడల్ అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

- వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కోనరావుపేట: ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాకే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. కోనరావుపేట మండలంలోని గొల్లపల్లి(వట్టిమల్ల)లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, మోడల్ అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. కాళేశ్వరం జలాలతో కోనరావుపేట మండలం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. వీటితో పాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రూ.170 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయితే నిమ్మపల్లి ప్రాజెక్టులో ఏడాది పొడవునా నిండుకుండలా నీరుంటుందన్నారు. దీంతో మూలవాగు జీవనదిగా మారుతుందన్నారు. పోడు భూముల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సర్పంచులు గోపు పర్శయ్య, ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపీడీవో రామకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, నాయకులు రాఘవరెడ్డి, ఎల్లారెడ్డి, ఎంద్రాల రాజు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా సర్కార్ బడులు

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య
- అదనపు తరగతి గదులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఆగయ్య

ఎల్లారెడ్డిపేట: కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు సర్కార్ బడులను బలోపేతం చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో రూ.23 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నారు. జిల్లాలో మంత్రి కేటీఆర్ సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ అపెరా సుల్తాన, నాయకులు పాల్గొన్నారు.

సరస్వతీ విద్యాపీఠం స్వర్ణోత్సవాలు


రామకథను కీర్తిస్తున్న విద్యార్థులు

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విద్యాపీఠం స్వర్ణోత్సవాల ముగింపు వేడుకలు, శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యక్షులు గంప రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవి ఆదర్శవంతులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానచార్యులు చిలుక గట్టు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.